ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజకీయ  నాయకులు తరచు పార్టీలు మారడాన్ని అడ్డుకునేందుకు పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.
2. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడిని – ఢిల్లీ కోర్టు వచ్చే నెల 7వ తేది వరకు పొడిగించింది.
3. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 13 నుంచి 14 పార్లమెంట్ సీట్లు గెలుస్తుందని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.
4. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**VENKAIAH:**

రాజకీయ  నాయకులు తరచు పార్టీలు మారడాన్ని అడ్డుకునేందుకు పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. పద్మ అవార్డును స్వీకరించిన తర్వాత న్యూఢిల్లీలోని తన నివాసంలో జరిగిన ఒక ఇష్టాగోష్టి కార్యక్రమంలో మాట్లాడుతూ వెంకయ్యనాయుడు...        సమీకరించిన నిధుల

జాబితా తయారు చేయకుండా ఉచితాలు ప్రకటించరాదని అన్నారు. తనకు పద్మ విభూషణ్ రావడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ అవార్డు స్వీకరణతో సమాజానికి తాను నూతనోత్సాహంతో చేయాల్సిన సేవా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. నిన్న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వెంకయ్యనాయుడు పద్మ విభూషణ్ అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే.

**DESK**

**CUSTODY:**

ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడిని – ఢిల్లీ కోర్టు వచ్చే నెల 7వ తేది వరకు పొడిగించింది. పోలీస్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారిని కోర్టులో ప్రవేశపెట్టారు. వారి రిమాండ్ నేటితో ముగియడంతో సిబిఐ, ఈడి ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా కస్టడిని పొడిగించారు. మనీ లాండరింగ్ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కవితను అరెస్ట్ చేసి తీహార్ జైలులో ఉంచిన తర్వాత సిబిఐ ఆమెను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

PN

మంత్రి కోమటిరెడ్డి ప్రెస్ మీట్

వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందనీ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు . నల్లగొండ జిల్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి.... నీటి జలాల పంపకంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాలూచీ పడి , నల్గొండ జిల్లా కు అన్యాయం చేశారని ఆరోపించారు. 10 ఏళ్ళలో ఏం సాధించారని బస్సు యాత్ర చేస్తున్నారన్న బిఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖరరావును ఈ ఎన్నికల్లో బీజేపీ మత రాజకీయాలతో సీట్లు గెలుచుకోవాలని చూస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 13 నుంచి 14 పార్లమెంట్ సీట్లు గెలవబోతుందని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

పిటిసి, నల్గొండ

**AMITH SHAH:**

కేంద్ర మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా ఎల్లుండి మెదక్ లోక్ సభ నియోజకవర్గం సిద్దిపేటలో బహిరంగ సభల్లో పాల్గొంటారు. మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కు మద్దతుగా అమిత్ షా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సిద్దిపేటలో డిగ్రీ కళాశాల మైదానంలో సభలో ప్రసంగించిన తర్వాత అమిత్ షా హైదరాబాద్ వచ్చి ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఇదిలా ఉండగా, కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అనురాగ్ సింగ్ ఠాకూర్ – రేపు నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్న హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవీలత తరుపున జరిగే ర్యాలీలో పాల్గొంటారు.

**MSL**

2024 లోక్ సభ ఎన్నికలు - తెలంగాణ – నాగర్ కర్నూల్:

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ SC రిజర్వుడు లోక్ సభ స్థానం పరిధిలో అచ్చంపేట , అలంపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, వనపర్తి, జోగులాంబ గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో జోగులాంబ గద్వాల , అలంపూర్ స్థానాలను BRS గెలుచుకోగా, మిగిలిన ఐదు నియోజకవర్గాలనూ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. 2024 లోక్ సభ ఎన్నికల ధారావాహికలో ఇప్పుడు నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజక వర్గంపై మా విలేకరి తిప్పర్తి విజయ్ నివేదిక అందిస్తున్నారు:

VOICECAST: నాగర్ కర్నూల్ సిట్టింగ్ సభ్యునిగా ఉన్న పోతుగంటి రాములు ఇటీవల BRS నుంచి BJP చేరటంతో నియోజక వర్గంలో రాజకీయ సమీకరణల్లో పలు మార్పులు జరిగాయి. ఆయన కుమారుడు పోతుగంటి భరత్ ప్రసాద్ ఈ ఎన్నికల్లో BJP నుంచీ బరిలో దిగుతూ ఉంటే, కాంగ్రెసు నుంచి మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి పోటీ పడుతున్నారు. ఇటీవల BSP కి

రాజీనామా చేసి  BRS లో చేరిన మాజీ  IPS అధికారి RS ప్రవీణ్ కుమార్ ను ఆపార్టీ టికెట్ ఇచ్చింది. ఇక నాలుగు సార్లు లోక్ సభకు ఎన్నికై ఇటీవల కాంగ్రెసుకు రాజీనామా చేసిన మంద జగన్నాథ్  BSP నుంచీ బరిలో దిగారు. సిట్టింగ్ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని చూస్తున్న BRS నాయకులు, కార్యకర్తల బలంతో ప్రవీణ్కుమార్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు  , ఐదు శాసనసభ స్థానాల్లో పార్టీ గెలుపు తనకు సానుకూలంగా ఉంటాయని మల్లు రవి భావిస్తున్నారు. మోదీ జనాకర్షణ, తండ్రి రాములు జాతీయ స్థాయి పరిచయాలు తనకు కలిసి వస్తాయని భరత్ ధీమాగా ఉన్నారు. నాలుగు సార్లు ఎన్నికైన అనుభవం తనకు కలిసివస్తుందని మందా జగన్నాథ్ నమ్మకంతో ఉండటంతో బహుముఖ పోరు అనివార్యం అవుతోంది. ఇక ప్రధానపార్టీల అగ్ర నాయకులు తమ అభ్యర్థులకు మద్దతుగా క్షేత్ర స్థాయి ప్రచారం చేస్తున్నారు. ఈరోజు బిజినేపల్లి వద్ద  PCC అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన జాతర సభ నిర్వహిస్తూండగా, BRS అగ్ర నేత K తారక రామారావు రేపు ప్రచారం నిర్వహించనున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి కూడా  BJP అభ్యర్థికి మద్దతుగా గురువారం ప్రచారం చేయనున్నారు.

PTC, నాగర్ కర్నూల్

**2ND PHASE:**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా పతాక స్థాయికి చేరిన పార్టీల రెండవ విడత ఎన్నికల ప్రచారం రేపటితో ముగియనుంది. ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని పార్టీల నేతలు దేశ వ్యాప్తంగా విస్తృతంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రెండవ విడతలో మూడు రాష్ట్రాలు, కేంద్ర ప్రాంతాల్లోని 89 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పౌర సత్వ సవరణ చట్టాన్ని తొలగిస్తుందన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిదంబరం ప్రకటనను బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు.

NSD

NOMINATIONS

హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ , కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల్లో BJP అభ్యర్థులు రేపు , ఎల్లుండి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. హైదరాబాద్ అభ్యర్థి మాధవీలత , ఆదిలాబాద్ అభ్యర్థి నగేష్ రేపు రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లను సమర్పించనున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ లో అరవింద్ ధర్మపురి , కరీంనగర్ లో బండి సంజయ్ , పెద్దపల్లిలో శ్రీనివాస్ ఎల్లుండి తమ నామినేషన్లను దాఖలు చేస్తారు. నిజామాబాద్ లో జరిగే నామినేషన్ ర్యాలీలో అరవింద్ ధర్మపురి వెంట ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ దామి పాల్గొంటారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ బండి సంజయ్ నామినేషన్ ర్యాలీలో పాల్గొని, కరీంనగర్, నాగర్ కర్నూల్లో జరిగే బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. పెద్దపల్లిలో శ్రీనివాస్ వెంట విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి జయశంకర్ ఉంటారు.

PN

WEATHER:

రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. అలాగే ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో కూడా రేపు ఇదే పరిస్థితి ఉండవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రేపు వడగాలులు వీచే అవకాశం ఉంది. కాగా, ఆదిలాబాద్ జిల్లాలో నిన్న 42.8 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

**PN**